అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శనివారం 13 మే 2023

కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

కౌటాల : మండలంలోని వీర్దండి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. మండలంలోని అన్ని గ్రామాల్లో శిబిరాలు కొనసాగుతున్నాయని వైద్యురాలు నవత తెలిపారు. శుక్రవారం వరకు వీర్దండి గ్రామంలో సుమారుగా 140 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేయడం జరిగిందని వైద్యాధికారిని తెలిపారు. ఆపరేషన్ అవసరమున్న వారిని రెఫర్ చేయడం జరుగుతుందని, 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్యాధికారి రామకృష్ణ, శిబిరం కోఆర్డినేటర్ శైలేందర్, ఆప్తమాలజిస్టు స్నేహ, వైద్యసిబ్బంది ఉన్నారు.



తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని పుంజుమేరగూడ సమీపంలో జాతీయ రహదారిపై ఎదురెదురుగా రెండు బస్సులు ఢీ కొన్నాయి. మంచిర్యాల నుండి కాగజ్‌నగర్ వైపు వెళ్లే (టీఎస్ 20 టీ 3003) ఆర్‌టీసీ బస్సు, కాగజ్‌నగర్ నుండి మంచిర్యాల వైపుకు వెళ్తున్న ఆర్‌టీసీ బస్సు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు అద్దాలు పగిలిపోగా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.



నర్సుల సేవలు అభినందనీయం



నవతెలంగాణ - సిర్పూర్(టి)

వైద్య వృత్తిలో నర్సుల సేవలను వెలకట్టలేమని, ఆస్పత్రిలో రోగికి కుటుంబసభ్యులు, వైద్యులు చేయలేని సేవలు నర్సులే స్వార్థం లేకుండా చేస్తారని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి వైద్యుడు జోగేందర్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులకంటే రోగి వద్ద నర్సులే ఎక్కువగా ఉంటారని, రోగికి వైద్యులు, కుటుంబసభ్యుల కంటే ఎక్కువగా శ్రద్ధ తీసుకొని అన్ని విధాలుగా సేవలు చేసి వారిని ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. నిస్వార్థంగా సేవలు చేయడం వారికే సాధ్యమని, రెండేండ్ల క్రితం ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలు ఫణంగా పెట్టి సేవలందించారని, అలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి ప్రశంసించాలని కోరారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మరిన్ని సేవలందించి వైద్య వృత్తికే వన్నెతెచ్చే విధంగా ఉండాలని పేర్కొన్నారు.



రెబ్బెన : బెల్లంపల్లి ఏరియా గోలేటిలో సింగరేణి డిస్పెన్సరీ ఆవరణలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యరంగంలో నర్సు వృత్తికి గౌరవం తెచ్చిన నైటింగల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్యులు రాధాకృష్ణ, వైద్యురాలు అనూష నర్సుల సేవలను ప్రశంసించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి స్టాఫ్ నర్సు జయశీల, రాజేశ్వరి, కొమురమ్మ పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో నవోదయలో వందశాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సీబీఎస్ఈ శుక్రవారం ప్రకటించిన 10, 12వ తరగతి ఫలితాల్లో కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు. ఫలితాల వివరాలను శుక్రవారం ప్రిన్సిపాల్ వివరించారు. పదవ తరగతిలో 79 మంది, 12వ తరగతిలో 73 మంది పరీక్షలకు హజరుకాగా అందరూ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. పదవ తరగతి లో మొత్తం 79 మందిలో 41 మందికి 91 -100 శాతం, 38 మంది 75 -90 శాతం మధ్య లో ఉత్తీర్ణులు అవగా, తరగతి సగటు విద్యాలయ రికార్డులను తిరగ రాస్తూ గత సగటు (87.88) ను అధిగమించి 90.59 గా సరికొత్త రికార్డ్ నమోదు చేశారు. ఏ శ్రీనిత్య 486/500, కే సాత్విక్ 483/500, ఇ తిరుమల, మ్ మహేష్ 479/500 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 12 వ తరగతి లో సైన్స్ విభాగంలో 39 మందిలో 91శాతం నుండి 100శాతం మధ్య ఇద్దరు , 75 - 90 మధ్య 29, 60-75 మధ్య 8 మంది , కామర్స్ విభాగంలో 34 మందిలో 90- 100 శాతం మధ్య 7 , 75 - 90 మధ్య 15 మంది, 60-74 మధ్య 12 మంది ఉండగా , తరగతి సగటు 79 గా నమోదైందని తెలిపారు. ఉత్తమ ఫలితాలను అందించిన విద్యార్థులకు, సిబ్బందికి సహకరించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని డబ్బా గ్రామంలో శుక్రవారం మండలం వ్యవసాయ అధికారి రామకృష్ణ ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సాగు చేస్తున్న రైతు మజర్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ జనాభాకు సరిపడా వంట నూనె ఉత్పత్తి కావడం లేదన్నారు. నూనె ఉత్పత్తి చేసే పంటలు సాగు చేసుకుంటే ధరలు కూడా నియంత్రణలో ఉంటాయన్నారు. ఈ దృష్ట్యా ప్రభుత్వం ఆయిల్ పామ్ తోటల సాగును పెద్దమొత్తంలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. జిల్లాకు 1048 ఎకరాల లక్ష్యాన్ని కేటాయించిందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రాజేష్, విజయ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

15 నుండి సీఎం కప్ ఆటల పోటీలు

జైపూర్: మండలంలో ఈ నెల 15 నుండి 17 వరకు 2023 సీఎం కప్ ఆటల పోటలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాలలో నిర్వహించనున్న ఆటల పోటీల్లో 18 నుండి 36 సంవత్సరాల వయస్సు గల మహిళలు, పురుషులు పాల్గొనడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, ఫుట్‌బాల్ ఆడించనుండగా ఉత్సాహవంతులైన వారు నిర్వాహకులైన ఫిజికల్ డైరెక్టర్ మిట్టపల్లి రమేశ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు మండలం నుండి సిఫారస్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల వారిగా క్రీడాకారులు ఈ ఆటల పోటీల్లో పాల్గొనేందుకు స్థానిక సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సహకరించాలని కోరారు.

చెన్నూర్‌లో కొనసాగుతున్న భూపోరాటం

- భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దాసరి రాజేశ్వరి

నవతెలంగాణ-జైపూర్

13 రోజులుగా చెన్నూర్‌లో భూపోరాటం కొనసాగుతోంది. చెన్నూర్ మండలం బావురావుపేట్ శివారు సర్వే నెం.8లో గల అసైన్డ్ భూమిని పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దాసరి రాజేశ్వరి మద్దతు తెలిపి మాట్లాడారు. నిరుపేదలు చేస్తున్న భూపోరాటం పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న వందల మంది మహిళలను పోలీసులు బెదిరింపులకు పాల్పడుతుండటం బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి పద్ధతులు మానుకోవాలని, తెలంగాణ ఏర్పాటుతో నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఆశించినా అన్యాయానికి గురి కావల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూము ఇండ్లు, ఇంటి స్థలాలు, ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఏమి చేయలేకపోయిందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ఇండ్ల స్థలాల కోసం పేదలు పోరాటం చేయాల్సి వచ్చిందని, దీనికి తోడు



పోరాటం చేస్తున్న పేద మహిళలు, సీపీఐ(ఎం) నాయకులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అక్రమార్కుల చేతుల్లో ఉన్న భూమిని అర్హులైన నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసుకున్న వారి చెర నుండి అర్హులైన వారికి రీఅసైన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోడంకి చందు, కావిరి రవి, పట్టణ కార్యదర్శి అవేజ్, ఇండ్ల స్థలాల పోరాట కమిటి నాయకులు మణి, శ్రీనివాస్, ప్రసన్న, రేణుక, సాజిత్, సంధ్య, లలిత, సమక్క, లత, వైశాలి, భానుమతి, రాధిక, లక్ష్మి, నవీన్, ఉమారాణి, మౌణిక, పవనసుధ, సింధు, భాగ్యలక్ష్మి, సరిత, అనూష పాల్గొన్నారు.

మేదరి వృత్తిదారులపై అటవీ అధికారుల దాడులు ఆపాలి

నవతెలంగాణ-జన్నారం

మేదరి వృత్తిదారులపై అటవీశాఖ అధికారుల దాడులు ఆపాలని శుక్రవారం ఎమ్మెల్యే రేఖానాయక్‌తో కలిసి మండల మేదరి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పిసిసిఎఫ్ డోబ్రియల్‌కు సెక్రటేరియట్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మహేంద్ర సంఘం మండల అధ్యక్షుడు ఎమ్మార్ నరసింహారావు మాట్లాడుతూ మేదరులు వెదురు బొంగు ద్వార తడకలు, గుల్లలు, చాటలు, మొంటెలు, కోళ్ల గూళ్లు మొదలగు గృహోపకరణాలు తయారు చేసి వాటిని ఊరూర తిరిగి అమ్ముకునే సంచారజాతి అని తెలిపారు. వృత్తికి ముడిసరుకు వెదురు మాత్రమేనని, దాన్ని అడవిలో మాత్రమే దొరుకుతుందని తెలిపారు. కాని అటవీశాఖ అధికారుల దాడులు తీవ్రమయ్యాయని పేర్కొన్నారు. వెదురు వృత్తిదారులపై ఫారెస్టు అధికారుల దాడులు ఆపాలన్నారు. వెదురు ద్వారా తయారయ్యే వస్తువులు అమ్ముకునేటప్పుడు ఫారెస్టు ఆక్షలు ఎత్తివేయాలన్నారు. మేదరులకు వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, తయారైన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. దళితబంధు, రైతుబంధు మాదిరిగా మేదరిబంధు పథకం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహేంద్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు నర్సయ్య, నాయకులు రాజన్న, పిల్లి మల్లయ్య, సుధీర్



కుమార్ పాల్గొన్నారు.

వాహనాలకు ఆంక్షలు సడలించాలి

కవ్వాల్ టైగర్‌జోన్‌లో వాహనాలకు అటవీ అధికారులు విధించిన ఆంక్షలు సడలించాలని మండల సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం, ఇతర ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే రేఖానాయక్ ఆధ్వర్యంలో పీసీసీఎఫ్ డోబ్రియల్‌కు శుక్రవారం సెక్రటేరియట్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ శాఖ ఆంక్షలు విధించడంతో లక్షెటిపేట, దండేపల్లి, జన్నారం, దస్తురాబాద్, ఉట్నూర్, ఇంద్రవెల్లి, కడెం, ఖానాపూర్ మండలాలకు రవాణా వ్యవస్థ స్తంభించి వ్యాపారస్తులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దీంతో ఇక్కడ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ ఆంక్షలు సడలించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన పిసిసిఎఫ్ ఆంక్షలు సహడలించడానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రియాజుద్దీన్, సర్పంచ్ జక్కు భూమేష్, పేరం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, నారాయణస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ స్వదేశీరావు పాల్గొన్నారు.

సిఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఈ నెల 22 నుండి 24 వరకు జరగనున్న సిఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయితో కలిసి తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 నుండి 24 వరకు జిల్లాలో సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, 16 నుండి 36 సంవత్సరాలలోపు గల క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. బాక్సింగ్ పోటీలు కాగజ్‌నగర్‌లో, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్ పోటీలు గోలేటిలో నిర్వహించడం జరుగుతుందని, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్ బాల్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్ అన్ని జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, క్రీడాకారులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలలో పాల్గొనే వారి వివరాలు సేకరించి, 18వ తేదీన సమావేశం నిర్వహించనున్న సమావేశానికి పూర్తి వివరాలతో హాజరుకావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీలు, పీఈటీలు, జిల్లా ఒలంపిక్ అసన్ అధ్యక్షుడు కార్యదర్శులు పాల్గొనాలని తెలిపారు. సిఎం కప్ క్రీడా పోటీలకు కలెక్టర్ చైర్మన్‌గా, ఎస్‌పి వైస్ చైర్మన్‌గా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కో వైస్ చైర్మన్‌గా, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి కన్వీనర్‌గా, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, జిల్లా విద్యాధికారి, ఇండస్ట్రీస్ జీఎం, మున్సిపల్ కమిషనర్‌లు సభ్యులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి మణెమ్మ, జిల్లా పరిశ్రమల అధికారి రఘు, గోలేటి జీఎం, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీలకు మైదానం పరిశీలన

సీఎం కప్పుకు సంబంధించి మండల స్థాయిలో ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే పోటీలకు ఎంపీపీ మల్లికార్జున్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మైదానాన్ని పరిశీలించారు. మండల స్థాయి క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ ఎంపీఓ ప్రసాద్, సర్పంచ్ భీమేశ్, పీఈటీలు రాకేష్ పాల్గొన్నారు.

రైతులకు అన్ని విధాలా వెన్నంటి ఉంటా : ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కౌటాల : రైతులకు అన్ని విధాలా వెన్నంటి ఉంటానని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండాయిపేట రైతులకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయిస్తానని అన్నారు. రైతులను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని, నియోజకవర్గంలో రైతులు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందినప్పుడే నియోజకవర్గం, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రైతులు వ్యవసాయ రంగంలో ఎక్కువ పంటను సాగుచేయడానికి అన్ని విధాలా కృషి చేస్తానని, రైతులెవరు అధైర్య పడకుండా సమస్యలుంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడానికి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతు కష్టపడి పండించి పది మందికి పట్టెడన్నం పెడుతున్నాడని, ప్రతి ఒక్కరు రైతును మోసగించడానికి ప్రయత్నం చేస్తారని, దళారులను నమ్మి రైతులెవరు మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటుచేయడం జరిగిందని రైతులకు సూచించారు. ఆయన వెంట ఎంపీపీలు బసార్కర్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్



కుమురం మాంతయ్య, ఉప సర్పంచ్‌లు చాప్లె లహంచు పటేల్, పసునూరి తిరుపతి, బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్ ఉన్నారు.

కలప అక్రమ రవాణా



నవతెలంగాణ - బెజ్జూర్

బెజ్జూర్ రేంజ్ పరిధిలోని ఇందిరిగాం బీట్ నుండి కలప అక్రమ రవాణా అవుతున్నట్టు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అటవీ శాఖ అధికారులే కలప అక్రమ రవాణాకు తెరలేపినట్టు కొందరు వ్యక్తులు ఆరోపిస్తున్నారు. దానికి సంబంధించిన ఫొటోలు సైతం సోషల్ మీడియాలో విడుదల చేయడంతో అటవీ అధికారులు దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. ఇందిరిగాం బీట్ నుండి గురువారం రాత్రి ఎడ్ల బండి ద్వారా కలపను తీసుకొస్తున్న దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సంబంధిత శాఖలో పనిచేసే వ్యక్తులే ఎడ్ల బండి ద్వారా కలప రవాణా చేసినట్టు తెలుస్తోంది. ఒకపక్క అడవిని కాపాడాలంటూ ప్రభుత్వం పలు చర్యలను చేపడుతూ హరితహారం పేరుతో చెట్లను నాటుతుండగా మరో పక్క అటవీ అధికారులే కలపను, చెట్లను నరుకుతుండడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై అటవీ అధికారి దయాకర్‌ను వివరణ కోరగా ఇందిరిగాం బీట్‌కు సంబంధించిన వాచర్ కుమారుడు హరీష్ రెండు చిన్న కర్రలను తీసుకొచ్చినట్టు తెలిసిందని, దీనిపై విచారణ చేపడుతున్నామని తెలిపారు. హరీష్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. దీనికి, బీట్ అధికారికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. కింద పడి ఉన్న దుంగలకు ఆల్‌రెడి నెంబరింగ్ వేశామని, ఆ నెంబరింగ్‌కు సంబంధించిన దుంగలను ఒకచోట చేర్చే క్రమంలో ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారని ఆయన పేర్కొన్నారు.



వీవోఏల డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించాలి



నవతెలంగాణ-జైపూర్

26 రోజులుగా సమ్మె చేస్తున్న ఐకేపీ వీవోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాజేశ్వరి డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నూర్ బస్టాండ్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఓఏల జిల్లా అధ్యక్షులు కుంటాల కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిస్తుందని అనుకుంటే గ్రేడింగ్ విధానంతో మరింత పని భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో మహిళలను ఒక్కతాటిపై నడిపిస్తూ వారికి గ్రూపుల ద్వారా బ్యాంకు రుణాలు ఇప్పిస్తూ వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదుగడంతో పాటు సామాజికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వీఓఏలు అందరు బడుగు బలహీణ వర్గాలకు చెందిన వారేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకం ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా సదరు పథకాలు అమలు కావడంలో ఐకేపీ వీఓఏలు ప్రత్యక్ష భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీఓఏల పట్ల సానుకూలంగా స్పందించాలని, వీఓఏలను చర్చలకు పిలిచి వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో పోరాటం తీవ్రతరం చేయడంతో పాటు తమ సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు, మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందుతో పాటు చెన్నూర్, కోటపల్లి, జైపూర్, భీమారం మండాల పరిధిలో గల వీఓఏ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రం అందజేత



నవతెలంగాణ-నస్పూర్

ఎస్ఆర్‌పి-3,3-ఏ గని ప్రమాదంలో మరణించిన సత్య నరసింహారాజు సోదరి సంధ్యారాణికి ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ కారుణ్య నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తోటి ఉద్యోగి గని ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని, కుటుంబానికి సింగరేణి సంస్థ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఓ టు జీఎం గోపాల్ సింగ్, డీజీఎం పర్సనల్ అరవింద రావు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి వెంగల కుమారస్వామి, డివైపీఎంలు రాజేశ్వరరావు, దేవేందర్‌రెడ్డి, సీనియర్ పిఓ కాంతారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ మాటేటి వెంకట రాజయ్య పాల్గొన్నారు.

అనుదినం జనహితం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్

శనివారం 13 మే 2023

ముగిసిన కంటి వెలుగు శిబిరం

నవతెలంగాణ-లక్ష్మణచాంద



మండలంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారంతో విజయవంతంగా ముగిసిందని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. లక్ష్మణచాంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల 10 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. 9,981 వ్యక్తులకు స్క్రీనింగ్ చేశారు. దగ్గరి చూపు కనిపించని వారు 1,262 మంది బాధితులను గుర్తించి, వారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. దృష్టిలోపం ఉన్న వారు 1,112 గుర్తించి వారికి ఆర్డర్‌పై గ్లాసులు పెట్టామని అందులో ఇప్పటికీ గ్రామాల వారీగా 930 గ్లాసులు వచ్చాయని వాటిని పంపిణీ చేశామని తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-దిలావర్‌పూర్



నర్సాపూర్ మండలంలోని గొల్లమాడ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ చెన్న మహేష్ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోనే వరిదాన్యం అమ్మాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎక్స్‌ప్యాక్స్ చైర్మెన్ కుమ్మరి భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుమ్మరి రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లంబాడి గజేందర్, బాశెట్టి విజయ్, లింగాల శ్రీను, నడకూడ శేఖర్, సెంటర్ ఇన్‌చార్జి గోస్కుల భూమయ్య రైతులు పాల్గొన్నారు.

దళితరైతుకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

న్యాయం కోసం పోరాడుతున్న దళితరైతు గంగన్నకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. 46రోజులుగా రైతు గంగన్న చేస్తున్న దీక్షను భగ్నం చేసినందుకు నిరసనగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడారు. దళితరైతు వద్ద నుంచి సర్పంచ్, వీడీసీ సభ్యులు భూమిని లాక్కొంటే పోలీసులు, తహసీల్దార్ ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. ఐదు ఎకరాలకు బదులు మూడు ఎకరాల భూమి ఇస్తామని, రైతును ఒప్పించేందుకు కలెక్టర్ ప్రయత్నించారని అన్నారు. కానీ రైతు ఒప్పుకోలేదని తెలిపారు. రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గైని మురళీమోహన్, ఆర్. రామలక్ష్మణ్, రైతు కొబ్బనోళ్ల గంగన్న, అఫ్జల్ బేగ్ పాల్గొన్నారు.

ముధోల్‌లో ఐదుగురుపై కేసు నమోదు

నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలో ఓ యువకుడుపై దాడి చేసిన ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ముధోల్ ఎస్సై సాయికిరణ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గురువారం రాత్రి 9 గంటలకు కొలిగల్లీ, భట్టిగల్లీకి చెందిన యువకులు నయాబాదిలోని ఓ హోటల్‌కు చాయ్ తాగటానికి వచ్చారు. అక్కడే ఉన్న నయబాదికి చెందిన ఐదుగురు వ్యక్తులు, ఇతరులతో, వారు కూర్చున్న కుర్చీపై వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇంతలోనే నయబాదికి చెందిన యువకులు భీమేష్ అనే యువకుడుపై దాడి చేశారు. దీంతో యువకునికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి ఘటనపై నయబాది చెందిన ఐదుగురు వ్యక్తులు, మరి కొంతమందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఈ నెల 16లోపు ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ-నిర్మల్

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఫెయిలైన వారు లేదా ఇంప్రూవ్‌మెంట్ కోసం ఈనెల 16వ తేదీ లోపు ఫీజు చెల్లించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జాదవ్ పరుశురాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు ఆయా ప్రభుత్వ ప్రయివేట్ కళాశాలల్లో ప్రిన్సిపాల్‌లను సంప్రదించి పరీక్ష ఫీజు చెల్లించాలని కోరారు.

ఉపాధి కూలీలకు వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-ముథోల్

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం కూలీలకు వేతనాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు గైని మురళీమోహన్ అన్నారు. మండలంలోని చించాల, కారేగాం గ్రామంలో జరుగుతున్న పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో శుక్రవారం మాట్లాడారు. ఒక రోజు వేతనం రూ.600 పెంచాలని అన్నారు. సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని అన్నారు. పని చేసిన 15 రోజుల్లో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని చేసి చోట వసతులు కల్పించాలని పేర్కొన్నారు. కూలీలకు పని ముట్లు అందజేయాలని అన్నారు. పని కల్పించకుంటే భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాది హామీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఆదిలాబాద్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సదానందం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్ మండలంలోని భుక్తపూర్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కొరకు భుక్తాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని భుక్తాపూర్, సినిమా రోడ్, మోచిగల్లీ, ద్వారకా నగర్ ఏరియాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులందరు గమనించి, సహకరించాలని కోరారు.

అదనపు ఎస్పీని సన్మానించిన సనాతన హిందూ ఉత్సవ సమితి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అతి ఉత్కృష్ట సేవా పథకం అందుకున్న ఆదిలాబాద్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాస రావుకి సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి గేడం మహదేవ్, ఉపాదక్షులు కుంట్ల రవీందర్, బారడి లచ్చు, బారడి రాకేష్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే ఆలయాలభివృద్ధి

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-నార్నూర్

తెలంగాణ ప్రభుత్వ ఆయంలోనే ఆలయాల అభివృద్ధి జరుగుతుందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసిఫాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, రాథోడ్ బాపురావు, జెడ్పీ చైర్మెన్ జనార్దన్ రాథోడ్‌తో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం చాలా సంతోషకరమైన విషయమని ఆలయ నిర్మాణం కోసం దివంగత మాజీ జెడ్పీటీసీ జాలంసింగ్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, రాథోడ్ బాపురావు, జెడ్పీ చైర్మెన్ జనార్దన్ రాథోడ్ చాలా కృషి చేశారని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయానికి రూ.50 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. దీనితో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల పుణ్యక్షేత్రం ఆలయాల అభివృద్ధికి కృషి చేసిందని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయంలో భక్తులకు నీటి సౌకర్యం వంటగది నిర్మాణానికి మరింత కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దేవుని విగ్రహం, అన్నదానం ఏర్పాటు చేసిన దాతలకు అభినందించారు. సర్పంచ్ గజానంద్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులకు, దాతలకు సన్మానం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జాదవ్ శ్రీరామ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు నరేష్ జాదవ్, వైస్ ఎంపీపీలు చంద్రశేఖర్ జాదవ్, ఎం యోగేష్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ ఆడే సురేష్, దుర్గం శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, స్థానిక ఎంపీటీసీ పరమేశ్వర్, ఉపసర్పంచ్ మహేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. తృటిలో తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో నలుగురు కార్మికులు విద్యుత్ షాక్‌కు గురై తృటిలో ప్రమాదం నుంచి బయటపడిన సంఘటన మండలంలోని శంకర్‌గూడలో చోటు చేసుకుంది. శుక్రవారం శంకర్‌గూడ శివారులో 11 కేవీ విద్యుత్ లైన్ పనుల్లో భాగంగా పాత విద్యుత్ స్తంభాలను తీసీ కొత్త స్తంభాలను వేసే క్రమంలో ఓ గుత్తేదారు పనులు నిర్వహిస్తున్నాడు. పనులు జరుగే క్రమంలో శుక్రవారం బీహార్‌కు చెందిన లేబర్లు ఎండీ. సాబీర్ (21), సాహెర్ (22), మసూద్ (23), ఫరూక్(22)లకు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. అరచేతిలో ప్రాణాలతో బయటపడ్డారు. పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు వారిని రక్షించారు. 11 కేవీ పనులు జరుగుతుండగా అదే లైన్ కింది నుంచి దుబ్బగూడ గ్రామానికి విద్యుత్ లైన్ వెళ్తోంది. ఆ శాఖ



అధికారులు, గుత్తేదారు నిర్లక్ష్యం వలన ఎల్‌సీ. తీసుకోకపోవడంతో విద్యుత్ వైర్లు గుంజే క్రమంలో కింద నుంచి దుబ్బగూడకు వెళ్లే 11 కేవీ లైన్‌కు ఎల్‌సీ తీసుకోలేదు. దీంతో రెండు లైన్ల వైర్లు ఒకదాని కొకటి తగలడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ప్రాణాలతో బయట పడటంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఏదేని ఊహించరాని సంఘటన జరిగి ఉంటే పొట్ట కూటి కోసం వచ్చిన నలుగురు లేబర్‌ల ప్రాణాలు గాలిలో కలిసేవని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వారిని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు.

వెదురు డిపో ఏర్పాటుకు పీసీసీఎఫ్‌కు వినతి

- ఎమ్మెల్యే రేఖానాయక్ ఆధ్వర్యంలో పీసీసీఎఫ్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

నియోజకవర్గంలోని దట్టమైన అడవి ప్రాంతమైన కవ్వాల్ అభయారణ్య ప్రాంతంలో వెదురు డిపోను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రేఖా నాయక్ శుక్రవారం అటవీశాఖ పీసీసీఎఫ్ డోక్రియాల్‌కు వినతిపత్రం అందజేశారు. రాజదాని నగరంలోని అంబేడ్కర్ సచివాలయంలో ఆయనను కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల పలు సమస్యలను వెల్లడించారు. నియోజకవర్గం పరిధిలోని జన్నారం, కడం, ఉట్నూర్ మండలాల్లోని రాష్ట్ర రహదారులపై వాహనాల రాకపోకలకు సంబంధించి అటవీశాఖ విధించిన ఆంక్షలు సడలించి, రవాణా పరమైన ఇబ్బందులను తొలగించాలని ఆమె కోరారు. అలాగే కడెం, ఉట్నూర్, జన్నారం మండలాల మీదుగా వెళ్లే రహదారులపై అటవీ రక్షణ, జంతు సంరక్షణ కోసం తామంతా కట్టుబడి ఉన్నామని అన్నారు. దశాబ్దాల కాలంగా అటవీ శాఖ విధించిన ఆంక్షల వల్ల అభివృద్ధికి దూరమవుతున్న ప్రజల స్థితిగతులను ఆయనకు వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధితో పాటు రవాణా సదుపాయాలని దృష్టిలో ఉంచుకొని అటవీశాఖ తనిఖీ కేంద్రాల్లో రాత్రి వేళ నిషేధాలను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని పీసీసీఎఫ్‌ను ఎమ్మెల్యే కోరారు. అలాగే జన్నారం నుండి ఉట్నూర్ వరకు ఫోర్ లైన్ హైవే ఏర్పాటుకు అటవీ అనుమతులు ఇవ్వాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట పలువురు నాయకులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆడ పిల్లలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన ప్రతి ఒక్కరికి పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని షీ టీమ్ ఇన్‌చార్జ్ ఏఎస్సై సునీత అన్నారు. అదిలాబాద్ పట్టణంలోని ఓసియన్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో శుక్రవారం విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం ఇన్‌చార్జీ ఏఎస్సై సునీత మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేసిన వెంటనే భయపడకుండా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. సైబర్ నేరాలు, 1930 నెంబర్, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, గుడ్ టచ్ బాడ్ టచ్, క్యూఆర్ కోడ్, పోక్స్ యాక్ట్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఇబ్బందులకు గురైన వెంటనే షీటీం నెంబర్ 8712659953 ఫోన్ చేయాలని అన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-కుభీర్



తెలంగాణ సీఎం కేసీఆర్ 2020లో కొత్త రెవెన్యూ చట్టం తీసుకువచ్చిన సందర్భంగా వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ వీఆర్ఏలకు పేస్కెల్ పదోన్నతలు, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం వీఆర్ఏలకు హామీ ఇచ్చినప్పటికి రెండు సంవత్సరాలు కాలం గడుస్తున్న హామీలను అమలు చేయడం లేదని శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తహీరోద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 7నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వెంటనే వీఆర్ఏల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నర్సయ్య, పండరి, చందు, ఆయా గ్రామాల వీఆర్ఏలు ఉన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నాగల్‌కొండ గ్రామానికి చెందిన షేక్ సలీం ఇల్లు గురువారం రాత్రి ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మెన్ జనార్దన్ రాథోడ్ శుక్రవారం గ్రామానికి వెళ్లి సలీం కుటుంబాన్ని పరామర్శించారు. దుపట్లతో పాటు రూ.5 వేల నగదును ఆర్థిక సాయంగా అందించారు. రెవిన్యూ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించడానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. వారి వెంట వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ జాదవ్ సునీత నారాయణ్, ఉప సర్పంచ్ అజర్, యూసుఫ్ పటేల్, మర్సకొల తిరుపతి, దావుల రమేష్, గ్రామ పెద్దలు అబ్బాస్, హంజ శివరాం, దత్త, తహసీల్దార్ మోతిరాం, ఆర్ఐ రాథోడ్ కవిత ఉన్నారు.

డాక్టరేట్ పొందిన శ్రీనివాస్‌కు సన్మానం



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన అరుగుల శ్రీనివాస్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితంలో డాక్టరేట్ ప్రధానం చేసి నందుకు గాను ఈ సందర్భంగా విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి గ్రామ సర్పంచ్ పుంద్రు పోతారెడ్డి, శ్రీనివాస్‌తో పాటు తండ్రి పొచ్చన్న సోదరుడు సత్యనారాయణను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రకాష్‌రెడ్డి, సంజీవరెడ్డి, హరీష్ గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని మల్లాపూర్, లక్ష్మణచాంద, వడ్యాల సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతు పనులు, లైన్ మార్గంలో ఎపుగా పెరిగిన చెట్లు తొలగింపు పనులు జరుగుతున్న దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ ఏఈ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

బాసర ఆలయంలో డీఈఓ పూజలు



నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారిని శుక్రవారం డీఈఓ రవీందర్‌రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతి నిచ్చి ఆశీర్వదించారు. అనంతరం డీఈఓను శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పది ఫలితాల్లో జిల్లా ఒకటో స్థానంలో నిలవడం సంతోషంగా ఉందని అన్నారు. మెరుగైన ఫలితాలు రావడంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు.

బాసర ఆలయంలో భక్తుల సందడి

సరస్వతి అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. శుక్రవారం పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో సందడిగా మారింది. భక్తుల తమ చిన్నారులకు ఆలయంలోని అక్షరాభ్యాస మండపాలలో ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు జరిపించి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.

ఘనంగా నర్సుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని రిమ్స్‌లో నర్సులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి ఒకరికి ఒకరు నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా నర్సెస్ డే వేడుకలను నిర్వహించుకుంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆమె స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నర్సులు శోభ, సంధ్యారాణి, కమల, దేవకరణ ఉన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 13 మే 2023

ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-జన్నారం



ఇంటర్ ఫలితాల్లో మండలంలోని కవ్వాల్ గిరిజన గ్రామానికి చెందిన మెరుగు సతీష్‌గౌడ్ 989/1000 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. శుక్రవారం గ్రామస్తులు విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మానంలో ఎస్ఐ సతీష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీకాలిరాం, నాయకులు ఫజల్ ఖాన్, వార్డ్ మెంబర్లు పోడేటి మల్లేష్‌గౌడ్, సత్యగౌడ్, గ్రామ పెద్దలు షాకిర్ అలీ, రాజలింగు, ముత్తయ్య విష్ణురాగుల వెంకటేష్, సంతోష్ తుడుం, రాజాలింగ్, నీలం బద్రిరాజాం, సత్తయ్య, వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభినవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నర్సులకు సన్మానం

నవతెలంగాణ-తాండూర్

నర్సుల వైద్య సేవలు వెలకట్టలేనివని అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అభినవ సంతోష్ తెలిపారు. శుక్రవారం మండలం కేంద్రంలోని అభినవ సమ్మర్ కోచింగ్ సెంటర్‌లో నర్సుల దినోత్సవం సందర్భంగా స్థానికంగా సేవలందిస్తున్న నర్సులు పద్మ, సవిత, స్రవంతి, పద్మను సన్మానించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వైద్య సేవలు అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి వారి బాగోగులు చూసే నర్సుల సేవలు కొనియాడదగ్గవని అన్నారు. కరోనా కష్టకాలంలో అంకితభావంతో వైద్య సేవలందించిన నర్సులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మైలారపు అక్షయ, కాసం భాస్కర్, కొంకుముట్టి సత్యనారాయణ, సాహితి, అనుష, శరణ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల ధర్నా



నవతెలంగాణ-కాసిపేట

పేస్కేల్ అమలు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏలు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ దిలీప్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టి, వినతిపత్రం అందజేశామన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పేస్కేల్ అమలు చేయాలని, అర్హత గల గ్రామ రెవెన్యూ సహాయకులకు పదోన్నతి కల్పించాలని, 55 సంవత్సరాలు నిండిన వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకులు ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కున్సొత్ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నతారి రవి, దినేష్ స్వామి, రాజలింగు, సునీత, లక్ష్మి పాల్గొన్నారు.

మిషన్ లైఫ్ స్టైల్‌పై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అధ్యక్షతన శ్రీరాంపూర్ ఏరియా ఉపరితల గనిలో మిషన్ లైఫ్ స్టైల్ అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు శ్రీరాంపూర్ వ్యూ పాయింట్‌ను సందర్శించారు. అనంతరం ఐఎఫ్ఎస్ ఐఆర్‌ఓ త్రినాథ్ కుమార్, ఏఆర్ఓ కైలాష్, సిసిఎఫ్ వినోద్ కుమార్, రిటైర్డ్ పీసీసీఎఫ్ సురేంద్ర పాండే, డిఎఫ్ఓ శివ ఆశిష్ సింగ్, జీఎం రవి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. పర్యావరణ మార్పులకు అనుగుణంగా అలవాట్లు కూడా మార్చుకోవాలన్నారు. ఒకప్పుడు సైకిల్ నుండి బైకు, కట్టెల పొయ్యి నుండి గ్యాస్ పొయ్యి ఇలా దినదిన అభివృద్ధి చెందుకుంటూ వస్తున్నామని, ఈ అభివృద్ధితో పాటు పొల్యూషన్ కూడా బాగా పెరిగిపోయిందని తెలిపారు. ఇందులో భాగంగా కొన్ని అలవాట్లు మార్చుకోవాలని తెలిపారు. ఇంట్లో నుండి బయటికి వెళ్లినప్పుడు లైట్లు బంద్ చేయడం, బైక్‌పై ప్రయాణం చేసేప్పుడు ట్రాఫిక్‌లో సిగ్నల్ పడితే ఆగి ఇంజన్ ఆఫ్ చేసి పెట్టడం ఇలా కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల కొంత పొల్యూషన్ తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు అధికారి వి.పురుషోత్తంరెడ్డి, కాలరీ మేనేజర్ సుధీర్ జక్కులవార్, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, రక్షణాధికారి సంపత్, సర్వే అధికారి సంపత్, సంక్షేమ అధికారి బి.శంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అంజాద్ అలీ, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం మండలంలోని అడేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ సంతోష్‌గౌడ్ కంటి పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో కంటి చూపు లోపిస్తుందని సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి విడత విజయవంతమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు వైద్య సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమం లక్ష్యసాధన దిశగా కష్టపడి పనిచేయాలని, అందరికీ కళ్లద్దాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ నాజీమ్ హుసేన్, ఎంపీఓ సుధాకర్ రెడ్డి, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ - వాంకిడి

మండలంలోని కిర్డీ గ్రామానికి చెందిన కొట్రంగి రాంచందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలి విరిగిపోయి నడవలేని పరిస్థితిలో ఉండడంతో విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ అజయ్‌కుమార్ శుక్రవారం బాధితుడి ఇంటికెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పారని తెలపడంతో పైఅధికారులతో మాట్లాడి ఆపరేషన్ చేయించడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, ఉప సర్పంచ్ సాగర్, బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

పట్టణంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ కమలాకర్ తెలిపారు. పట్టణంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ నెలవారి మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపేస్తామని ఏఈ తెలిపారు.

అసైన్డ్ భూములను కాపాడాలి

- పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి
- కలెక్టర్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ జోక్యం చేసుకోవాలి
- సీపీఐ(ఎం) మంచిర్యాల కార్యదర్శి సంకె రవి డిమాండ్



నవతెలంగాణ - హాజీపూర్

అసైన్డ్ భూములను కాపాడి, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నూర్ మండలం బాబురావుపేట శివారు సర్వే నెం.8లో గల 27 ఎకరాల అసైన్డ్ భూములను భూకబ్జాదారులు కబ్జా చేసుకొని ప్లాట్లు చేసుకొని అమ్ముకుంటున్నారన్నారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా స్థానిక అధికారులు ప్రభుత్వ, అసైన్డ్ భూములను కాపాడడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం రానందున పేదలు గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. భూ కబ్జాదారులు పోలీస్ అధికారులపై ఒత్తిడి చేయించి 22మందిపైన అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. కేసులు మోపబడ్డవారిలో 18 మంది మహిళలు బాధితులుగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పెండింగ్ కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సురేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. రౌడీలు, కేడీలు సస్పెక్ట్‌ల కదలికలపై నిరంతరం నిఘా పెట్టాలన్నారు. పోక్సో, ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలని తెలిపారు. పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. సైబర్ నేరాల్లో త్వరితగతిన పరిశోధన పూర్తి చేయాలన్నారు. ఈ-పెట్టి కేసులు త్వరితగతిన పరిష్కరించాలని, రాత్రి పెట్రోలింగ్‌లో అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో, ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, సిఐలు, ఎస్ఐలు, డిపిఓ ఏఓ భక్తప్రహ్లాద్, ఐటి కోర్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

సేఫ్టీ రూల్స్ పేరుతో క్లర్క్‌లను వేధించడం మానుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియా స్టోర్‌లో సేఫ్టీ రూల్స్ పేరుతో క్లర్క్‌లను వేధించడం మానుకోవాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా స్టోర్‌లో శుక్రవారం పిట్ కార్యదర్శి పల్లె క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. స్టోర్లో అధికారులు సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) పేరుతో క్లర్క్‌లకు సంబంధం లేని పనులు అంటగడుతున్నారని ఆరోపించారు. అలాగే పని చేసే కార్మికులు విధి నిర్వహణలో ప్రమాదానికి గురైతే క్లర్క్‌లను బాధ్యులు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కంప్యూటర్ వద్ద పనిచేసే క్లర్కులను టోపీ, బూట్లు, రక్షణ జాకెట్ ధరించాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. మినిస్ట్రీయల్‌కు ఏ నిబంధన వర్తించుతుందో సింగరేణి క్లర్కులకు కూడా అదే నిబంధన వర్తిస్తుందనే విషయాన్ని అధికారులు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా కార్మికులకు రెస్ట్ హాల్, వాష్ రూమ్‌లో వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టింబర్ యార్డ్‌లో పనిచేస్తున్న 37 మంది కార్మికులు పీస్ రేట్ పేరుతో 30 సంవత్సరాల నుండి తీవ్రమైన వేతన నష్టానికి గురవుతున్నారన్నారు. 30 సంవత్సరాల నుండి యాక్టింగ్ చేస్తున్న ఒక్కొక్క కార్మికుడు నాలుగు ఇంక్రిమెంట్లు కోల్పోవడం జరిగిందన్నారు. యాక్టింగ్ చేస్తున్న కార్మికులు సంబంధిత యాక్టింగ్‌లను కంప్యూటర్‌లో నమోదు చేయకపోవడం వల్ల ప్రమోషన్లు కోల్పోతున్నారని, యాజమాన్యం వెంటనే స్పందించి టింబర్ యార్డు కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు సవరించి కోల్పోయిన 4 ఇంక్రిమెంట్లు ఇవ్వడంతో పాటు సంబంధిత ఏరియాస్‌ను కూడా చెల్లించాలని పేర్కొన్నారు. లేని పక్షంలో తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ జీవన్ జోయల్, కార్యదర్శి తిప్పారపు సారయ్య, నాయకులు గోళ్ల సత్యనారాయణ, సాయికృష్ణారెడ్డి, మీస కొమరయ్య, దుర్గం లక్ష్మణ్, నామాల శ్రీనివాస్, ఎస్ రాజేంద్రప్రసాద్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక సందర్శన



నవతెలంగాణ-తాండూర్

తాండూర్ గ్రామ పంచాయతీని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు ఆకస్మికంగా సందర్శించారు. పంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్, వైకుంఠ దామం, నర్సరీ, సానిటేషన్ పనులను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లో చెత్త, ప్లాస్టిక్, గ్లాస్, పేపర్, ఇనుము మొదలైనవి వేరు వేరుగా చేయాలని, వైకుంఠ దామంలో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు తొలగించి శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలు వైకుంఠ దామాన్ని ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలన్నారు. తాండూర్‌లో పారిశుధ్య పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య పనులను వేగవంతం చేసి మురికి కాలువలు పూడికతీత, రోడ్లపై చెత్తకుప్పలు, పిచ్చి మొక్కలు ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కలను షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలన్నారు, మొలకలు రాని వాటి స్థానంలో కొత్తగా విత్తనాలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తాండూర్ సర్పంచ్ నవీన్ కుమార్, డిపిఎం నరేందర్, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి తపాస్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్‌కె-1ఏ గనిపై ఏఐటీయూసీ గేట్ మీటింగ్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



ఆర్‌కె-1ఏ గనిపై ఎస్‌సిడబ్ల్యుయూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులతో గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. దీనికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎండి అక్బర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బర్ అలీ మాట్లాడుతూ సింగరేణి డైరెక్టర్ బలరాం నాయక్ ఈ మధ్య కాలంలో కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించడం అభినందనీయమన్నారు. అధికారులు పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని, సమస్యలు పరిష్కారం చేయనట్లయితే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలు చేస్తామని హెచ్చరించారు. ఆర్‌కె1ఏ గని మూసివేతకి దగ్గర్లో ఉన్నందున యాక్టింగ్ చేస్తున్న కార్మికులందరికి ప్రమోషన్‌లు ఇవ్వాలని, క్వార్టర్‌లు లేని కార్మికులకు అందరికి 10శాతం హెచ్‌ఆర్ఏ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ సురమళ్ల వినయ్‌కుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గోవిందుల రమేష్, కమిటీ సభ్యులు సుంకరి గట్టయ్య, చంద్రకాని రమేష్, మెడం బాల్కొటిరెడ్డి, మారం రాజు, రామకృష్ణ, రఘుపతి, రామ్మోహన్, శ్రీనివాస్ పలువురు కార్మికులు పాల్గొన్నారు.

సురక్షిత మంచినీటిని అందించాలని సిఅండ్ఎండికి లేఖ

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి ప్రాంతాలైన శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో రాపిడ్ గ్రావిటీ ద్వారా సురక్షిత మంచి నీటిని అందించాలని సింగరేణి సిఅండ్ఎండికి లేఖ రాసినట్లు ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. కొన్ని రోజులుగా సింగరేణిలోని అన్ని ఏరియాలలో సురక్షిత మంచినీటి సరఫరా లేకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. దీని గురించి ఐఎన్టీయూసీ గతంలో ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా గత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మీటింగ్‌లో ఆర్జీ రీజియన్‌కి 20 కోట్ల రూపాయల రాపిడ్ గ్రావిటీ ద్వారా మంచినీరు అందించేందుకు ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ విషయంపై యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలలో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. ఈ విషయంపై యాజమాన్యం దృష్టిసారించి ఈ ఏరియాలలో వెంటనే రాపిడ్ గ్రావిటీ ప్లాంట్లు ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరారు.

పేదింటి యువతి వివాహానికి సహకార చైర్మన్ సాయం



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సోమగూడెం(కె) గ్రామ పంచాయతీలోని ట్యాంక్ బస్తీలో పేదింటి యువతి సౌజన్య(సుకన్య) వివాహానికి మండల సహకార సంఘం చైర్మన్ నీలా రాంచందర్ తన వంతుగా రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. యువతి తల్లిదండ్రులు చిన్ననాడే మృతి చెందగా సోదరుల వద్ద పెరిగింది. ఈ మేరకు యువతి ఇంటికి వెళ్లి వివాహానికి సాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు భూక్య రాంచందర్, అగ్గి సత్తయ్య, అక్కేపల్లి బుగ్గ రాజు, రాజు పాల్గొన్నారు.

ఈదులవాడలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని ఈదులవాడ గ్రామపంచాయతీలో కంటి వెలుగు శిబిరాన్ని జడ్పీటీసీ నాగేశ్వరరావు ఎంపీపీ మల్లికార్జున్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో కంటి పరీక్షలు నిర్వహించే ఉద్దేశంతో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు కంటి పరీక్ష నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం కమిటీ పరీక్షలు నిర్వహిస్తున్న వారికి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఈదులవాడ సర్పంచ్ భూసి భీమేష్, నాయకులు ముషీర్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కౌటిల్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కుముర భీం విగ్రహానికి కార్యదర్శుల వినతి



నవతెలంగాణ - కాసిపేట

కార్యదర్శుల నిరవధిక సమ్మె శుక్రవారం 15వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు కలిసి కొండాపూర్‌లో కుమురం భీం విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

ట్రాక్టర్ యజమానుల ఖాతాల్లో ఇసుక డబ్బులు జమ

నవతెలంగాణ - హాజీపూర్

ఇసుక ట్రాక్టర్ల యాజమానుల ఖాతాల్లో డబ్బులు జమయ్యాయి. శుక్రవారం నవతెలంగాణలో ప్రచురితమైన 'ఇసుక డబ్బులు జమయ్యేదెప్పుడు' కథనానికి స్పందించిన యంత్రాంగం ట్రాక్టర్ యజమానుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రూ.1.4కోట్లు యజమానుల ఖాతాల్లో జమైనట్టు మైనింగ్ ఏడీ తెలిపారు.

16న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కౌటాల

ఈ నెల 16న ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ నస్రుల్లాఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు వారివారి శాఖల నివేదికలను ఒకరోజు ముందుగానే అందించాలని, ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

ఆందోళనలు ఉధృతం చేస్తాం

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఓఏల సమస్యలు పరిష్కరించుటలో నిర్లక్ష్యం వీడాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వీఓఏలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారంతో 24వ రోజుకు చేరిన సమ్మె సందర్భంగా వీఓఏలు మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. తాము చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 24 రోజులకు చేరినా ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యలపై స్పందించి, పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లావణ్య, గంగాధర్, రవీందర్ లతో పాటు మండల వీఓఏలు పాల్గొన్నారు.



నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఇటీవల ఈదురు గాలులు, భారీ వర్షానికి పొట్టపెల్లి(కె) గ్రామంలో విరిగిన విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను విద్యుత్ శాఖ, సర్పంచ్ ఉల్వాజీ హైమవతి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. తక్షణం స్పందించి విద్యుత్ పునరుద్ధరణకు సహకరించిన విద్యుత్ శాఖ ఏఈ మహేష్, విద్యుత్ శాఖ సిబ్బంది రవితేజ, నవీన్‌కు సర్పంచ్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులకు సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

ఇటీవల పట్టణంలో అంబేద్కర్ జయంతి, విగ్రహావిష్కరణ, బుద్ధ జయంతి కార్యక్రమాలను విజయవంతం చేసిన అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మెన్ దుర్గం శేఖర్, ఇతర సభ్యులను మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని శాలువాతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక కైలాస్‌నగర్‌లోని బుద్ధ విహారలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇతర కౌన్సిలర్లతో కలిసి సత్కరించారు. బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం హయంలో పట్టణం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. దళితుల అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. బుద్ధ విహార్ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల గూర్చి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఉత్సవ కమిటి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, కొండ గణేష్, దమ్మపాల్, ఎజాజ్ శైలేందర్ ఉన్నారు.

జగిత్యాలలో యువతిపై దాడి వ్యవహారంలో విచారణ జరిపించాలి



నవతెలంగాణ-నిర్మల్

జగిత్యాల పట్టణంలో ఓ ముస్లిం యువతిపై స్థానిక రూరల్ ఎస్సై చేసిన దాడి వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక, జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్ మాట్లాడుతూ ఎస్సైని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని కోరారు. ఆ యువతి ప్రయాణించిన బస్సు డ్రైవర్, కండక్టర్‌పై కూడా కేసు నమోదు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ మజహర్, మహమ్మద్ ఇంతియాజ్, మహ్మద్ బిన్ అలీ, సయ్యద్ అమీన్‌బాబా, శిఖ్ ఇంతియాజ్, ఎంఏ ఖదీర్ ఉన్నారు.

నకిలీ విత్తనాలపై అవగాహన



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని బాబాసాగర్ గ్రామంలో ఏఈఓ వెంకటేష్ రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు అమ్మే ప్రయత్నం చేస్తే దగ్గర్లో ఉన్న వ్యవసాయ అధికారికిగాని, పోలీసు ఇబ్బందికిగాని, 100 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. లైసెన్స్ ఉన్న ఫెర్టిలైజర్స్ కేంద్రాలలో మాత్రమే రైతులు క్రయవిక్రయాలు జరపాలన్నారు. విత్తనాల ప్యాకెట్, సీడ్ బ్యాగ్‌పై కంపెనీ పూర్తి వివరాలతో పాటు, బార్‌కోడ్, లైసెన్స్ నెంబర్, కంపెనీ అడ్రస్ తదితర అంశాలు తప్పకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. అవగాహన లేకపోతే దగ్గర్లో ఉన్న వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. అంతేకాక ఆయిల్ పామ్ మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల ఎస్సై అనిల్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహిళపై అనవసరంగా చేయి చేసుకున్న జగిత్యాల ఎస్ఐ అనిల్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సై తన వ్యక్తిగత విషయంలో ఆయన భార్య కోసం ముస్లిం మహిళపై దాడి చేయడం దారుణమన్నారు. దీంతో పాటు కులం పేరుతో మహిళను కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో పాత్రధారులైన ఎస్సైతోపాటు ఆయన భార్యపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కానిస్టేబుల్‌లను కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోయిన్, షాబాజ్, మున్వర్, హైదర్, ఇర్ఫాన్, అహ్మద్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌తో..ఉజ్వల భవిష్యత్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాలిటెక్నిక్ బాటలు వేస్తోంది. నైపుణ్యం ఉంటే చాలు. స్వయం ఉపాధితో పాటు ఉద్యోగాలు పొందేందుకు సరైన అవకాశాలను కల్పిస్తోంది. కొలువులో తొందరగా స్థిరపడాలన్నా, ఇంజనీర్‌గా ఎదగాలన్నా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదు. డిప్లొమా విద్యార్థులకు నైపుణ్యాలు మెరుగ్గా ఉంటుండటంతో అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. దీంతో డిప్లొమా కోర్సులకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యకు అత్యంత ప్రాధాన్యనిస్తోంది. సాంకేతిక కళాశాల విద్యను రాష్ట్రంలో ప్రత్యేకంగా కమిషనర్ పర్యవేక్షిస్తుండటంతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతున్నాయి. ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా సిలబస్‌ను మారుస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తున్నారు. పాలిటెక్నిక్‌లో చదివే సబ్జెక్టులే ఇంజనీరింగ్‌లో కూడా ఉంటాయి. పాలిటెక్నిక్ తర్వాత ఇంజనీరింగ్ చేస్తే చాలా సులువుగా సబ్జెక్ట్‌పై పట్టు వస్తుంది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల కంటే కూడా పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన వారికి కంపెనీలు అధిక ప్రాధ్యానం ఇస్తున్నాయి. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు పూర్తయ్యాక ఈసెట్ రాసి నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో చేరొచ్చు. తక్కువ ఖర్చుతో ఇంజనీరింగ్ వైపు అడుగులు వేసేందుకు వీలుకల్పించే అద్భుత అవకాశం పాలిటెక్నిక్. డిప్లొమా పూర్తి చేసిన వారు స్వయం ఉపాధి ద్వారా కూడా స్థిరపడొచ్చు. ఇందుకు ఆర్థిక సంస్థల సహకారం పొందవచ్చు.

నూతన విద్యా విధానం ప్రకారంగా భవిష్యత్తులో పాలిటెక్నిక్ సెకండియర్ తర్వాత 90 క్రెడిట్లు పొందినా లేక మూడేండ్ల కోర్సులో ఫెయిలయ్యి 90 సాధించినా ఆయా విద్యార్థికి సర్టిఫికెట్ ఇన్ ఇంజినీరింగ్‌ను జారీ చేసే అవకాశం ఉన్నది. ఈ సర్టిఫికెట్‌తో ఎంసెట్‌తో ఇంజనీరింగ్‌లో చేరడం సహా బీఏ, బీఎస్సీ, బీకాం వంటి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశమిస్తారు. పాలిటెక్నిక్ కళాశాలలలో విద్యార్థుల సంరక్షణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా అధ్యాపకులు, విద్యార్థుల హాజరు నమోదుకు బయోమెట్రిక్ విధానాన్ని అవలంబిస్తున్నారు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కళాశాలలలో ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ కోర్సులలో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష పాలిసెట్-2023 ప్రకటనను రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణ బోర్డు సెక్రెటరీ విడుదల చేశారు. పదోతరగతి పూర్తయిన, చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

ఆదిలాబాద్‌లోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 1980లో ప్రారంభమైంది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో స్థాపించబడిన మొట్ట మొదటి పాలిటెక్నిక్ కళాశాల ఇదే కావడం విశేషం. సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులలో 60 సీట్లు చొప్పున మొత్తం 240 సీట్లు ఉన్నాయి. జిల్లాలోని ప్రభుత్వ ఆదర్శ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ బాలుర కళాశాల, ఉట్నూరులో మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలలో 60 సీట్లు చొప్పున మొత్తం 120 ఉన్నాయి. పాలిటెక్నిక్ ప్రవేశాలు పాలిసెట్ ప్రవేశ పరీక్షల్లో వచ్చిన ర్యాంకు ఆధారంగా జరుగుతాయి.

పాలీసెట్ ప్రవేశ పరీక్ష సిలబస్, ర్యాంకుల జారీ...

గణితం, భౌతిక శాస్త్రం, రసాయన, జీవశాస్త్రాలలో పదో తరగతి స్థాయిలో మల్టిపుల్ ఆప్షన్ ప్రశ్నలతో ప్రవేశ పరీక్ష ఉంటుంది. గణితంలో 60 మార్కులకు 60 ప్రశ్నలు, భౌతిక శాస్త్రంలో 30 మార్కులకు 30 ప్రశ్నలు, రసాయన శాస్త్రంలో30 మార్కులకు 30 ప్రశ్నలు, జీవ శాస్త్రం లోనూ 30 మార్కులకు 30 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం ప్రశ్నలు 150, మొత్తం మార్కులు 150. పాలిసెట్-2023 ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు ఒకటి ఎంపీసీ ర్యాంక్, మరొకటి ఎంబీఐపీసీ ర్యాంకులు ఇవ్వబడతాయి. వ్యవసాయ, వెటర్నరి, హార్టికల్చర్, ఫిషరిష్ డిప్లమా కోర్సులలో ప్రవేశాలు కూడా పాలిసెట్- 2023 ర్యాంక్ ఆధారంగానే జరుగుతాయి. ఈ కోర్సులు చేయదలచుకున్న విద్యార్థులు తప్పనిసరిగా జీవశాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది.

పాలిసెట్-2023 అలస్య రుసుముతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేది: 14-05-2023, పాలిసెట్ ప్రవేశ పరీక్ష తేది : 17-05-2023. పాలీసెట్-2023కు సంబంధించిన పూర్తి వివరాలు సమాచార పుస్తకాన్ని పాలీసెట్.ఎస్‌బీటెట్.తెలంగాణ.గావ్.ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

త్వరితగతిన ఉపాధి, తక్కువ ఖర్చు

త్వరిత గతిన ఉపాధికి, అతి తక్కువ ఖర్చుతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు, స్వయం ఉపాధి చేపట్టడానికి పాలిటెక్నిక్ విద్య ఉత్తమమార్గం. ఇంటర్ మీడియట్ ద్వారా ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకంటే పాలిటెక్నిక్ ద్వారా ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులలో థియరీ, ప్రాక్టికల్స్ పరిజ్ఞానం, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు ఎక్కువగా ఉండటం వల్ల ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటున్నాయి. అంతేకాకుండా డిప్లమా చివరి సంవత్సరంలో 6 నెలల పారిశ్రామిక శిక్షణ ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం మరింత మెరుగుపడుతుంది. ఆదిలాబాద్‌లోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు అఖిలభారత సాంకేతిక విద్యా మండలి గుర్తింపుతో పాటు ఐఎస్ఓ నాణ్యత ధృవీకరణ పత్రం ఉంది. మా కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఇప్పటికే ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో స్థిరపడ్డారు. కళాశాలలోని నాలుగు కోర్సులకు పాలిసెట్ ప్రవేశ పరీక్ష ర్యాంక్ ఆధారంగా ప్రవేశాలు జరుగుతాయి. విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి.



పి.భరద్వాజ, ప్రిన్సిపాల్ అండ్ పాలిసెట్-2023 సమన్వయకర్త

సీఎం కప్ క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీఎం కప్-2023 మండల స్థాయి క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎం కప్-2023 క్రీడల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో వర్చువల్ విధానం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు అథ్లెటిక్, ఫుట్ బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి ఆటలకు క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు వసరమైన క్రీడా సామాగ్రి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ క్రీడా పోటీలపై విస్తృత ప్రచారం కల్పించేలా గ్రామాలలో టాంటాం నిర్వహించాలని సూచించారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, వారి సహకారంతో క్రీడా పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలించేందుకు వారిని సన్నద్ధం చేయాలనీ క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ గణపతి, డీఆర్డీఓ కిషన్, మున్సిపల్ కమిషనర్ శైలజ, తహసీల్దారు, ఎంపీడీఓలు, అధికారులు పాల్గొన్నారు.



అధికారంలోకి వస్తే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేస్తాం

- మాజీ ఎంపీ రాథోడ్ రమేష్



నవతెలంగాణ-బెజ్జూర్

బీజేపీ అధికారంలోకి వస్తే సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తిచేసి వేల ఎకరాల బీడు భూములకు నీరందిస్తామని మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన పల్లెపల్లెకు పాల్వాయి గడపగడపకు బీజేపీ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను ఎంపీగా ఉన్నపుడు మొదటి సంతకం చేశానని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కుటుంబపాలన కొనసాగుతుందని అన్నారు. పెన్షన్‌లు సక్రమంగా అందడంలేదని, అర్హులకు పెన్షన్‌లు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా పేద రైతులను నట్టేట ముంచారని అన్నారు. భూస్వాములకు దోచి పెట్టడానికే ధరణి పోర్టల్ పనిచేస్తుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక భూమిలేని రైతులకు రైతుబంధు అందించడంతో పాటు రైతుబీమాను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిర్పూర్ నియోజకవర్గ బీజేపీ నాయకుడు పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇల్లు కూడా మంజూరు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తమ హయాంలో ఇచ్చిన ఇండ్లే నేటికి దర్శనమిస్తున్నాయని అన్నారు. మండలంలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం నిధుల నుండే రోడ్లు మంజూరయ్యాయని అన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రజలకు చేసిందేమీలేదని అన్నారు. పేపర్‌మిల్లు తెరిపించడంతోనే ఆనందించిన కాగజ్‌నగర్ వాసులకు అక్కడ స్థానికులకు ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి తీరుతామని అన్నారు. ప్రతి పేదవాడి ఇంటికి రూ.3లక్షల మంజూరుచేసి సొంతింటి కలను నెరవేరుస్తామని అన్నారు. నెల రోజుల పాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని, అనంతరం భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం లంబాడిగూడ పంచాయతీ సర్పంచ్ బొర్కుట్ శోభ బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలో చేరారు. ఆమెకు కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కొంగ సత్యనారాయణ, దిగంబర్, బాలకృష్ణ, తిరుపతి పాల్గొన్నారు.

ఒక్క రోజులోనే ఉచిత కనెక్షన్

నవతెలంగాణ-లక్ష్మణచాంద

విద్యుత్ కనెక్షన్ లేదన్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఉచితంగా కనెక్షన్ ఇచ్చిన సంఘటన మండలంలోని మునిపెల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికురాలు సంగెం గంగవ్వ తెలిపిన వివరాల ప్రకారం..గంగవ్వ వ్యవసాయ పొలంలో పని చేస్తుండగా అగ్రికల్చరల్ డిటిఆర్‌లను పరిశీలిస్తూ వచ్చిన వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలోని ఎమ్ఆర్టీ టీం ఆమెను పలకరించింది. ఇంట్లో విద్యుత్ కనెక్షన్ లేదని తెలుసుకున్న ఆయన వెంటనే సొంతంగా రూ.4 వేల వెచ్చించి మీటర్‌కు డిడి కట్టటంతో పాటు సర్వీస్ వైర్‌తో సహ ఇచ్చి నూతన కనెక్షన్ ఇప్పించారు. ఇందుకు సహకరించిన ఏడి రంగస్వామికి, ఎఈ మహేష్ కుమార్‌కు, విద్యుత్ అధికారి వేణుగోపాల్‌రెడ్డికి, విద్యుత్ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు విద్యుత్ అధికారులను అభినందించారు.



మున్సిపాల్టీల అభివృద్ధికి కృషి చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాల్టీల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ సమావేశమందిరంలో శుక్రవారం జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ వరుణ్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెవెన్యూ విభాగమునకు సంబంధించి రెవెన్యూ పెంపొందించుకునేందుకు, ఆదాయ వనరులు పెంపొందించుకొనుటకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వేగం పెంచాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయా పట్టణాల్లో నీటి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముంపునకు గురయ్యే కాలనీల్లో ముందస్తుగా వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నిర్మల్ కమిషనర్ రాజు, భైంసా కమిషనర్ వెంకటేష్, ఖానాపూర్ కమిషనర్ రత్నాకర్ పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా మెడికల్ కాలేజీకి ఎన్‌ఎంసీ ఆమోదం

- 100 మెడికల్ సీట్ల ప్రవేశానికి అనుమతి
- 2023-2024 విద్యా సంవత్సరం నుంచి ఎంబీబీఎస్ తరగతుల ప్రారంభం
- అనుమతులపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హర్షం

నవతెలంగాణ-నిర్మల్

సీఎం కేసీఆర్ సారథ్యంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో నిర్మల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ త్వరలో ప్రారంభం కానుంది. మెడికల్ కాలేజీ ప్రారంభానికి అవసరమైన ప్రాథమిక అనుమతులను నేషనల్ మెడికల్ కౌన్సిల్, మెడికల్ అసెస్మెంట్ రేటింగ్ బోర్డ్ మంజూరు చేసింది. ఈ మేరకు 100 మెడికల్ సీట్ల ప్రవేశానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రాథమిక అనుమతులు ఇస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాలేజీ మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, ప్రత్యేక చొరవ చూపిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోరిక మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు నిర్మల్ జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరుకు కృషి చేసి సాధించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఉత్తర్వులు జారీ చేయటంతో పాటు నిధులు కేటాయించింది. మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కూడా కేటాయించింది. దీంతో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ - రెబ్బెన

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జక్కులపల్లి సర్పంచ్ కేర పోచయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని జక్కులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రిబ్బన్ కట్ చేసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తామన్నారు. కంటికి సంబంధించిన ఏ చిన్న సమస్యలున్నా నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో కిష్టాపూర్ ఎంపీటీసీ దుర్గం రాము, ఉప సర్పంచ్ స్వప్న, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, యువత, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ - ముస్తాబాద్

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేస్తే గ్రామాల్లో ఎలాంటి సమస్య రాదని ఒకవేళ వచ్చినా అప్పటికప్పుడు పరిష్కారం చేయవచ్చని ఎంపీపీ శరత్ రావు అన్నారు. ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు ఇప్పటివరకు కూడా గ్రామాల్లో సక్రమంగా రాక ప్రజలు నానా తిప్పలు పడుతున్నారన్నారు. గూడూరు సర్పంచ్ చాకలి రమేష్ మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్నా తమ గ్రామ గ్రామపంచాయతీ నిర్మాణం జరుగుతూనే ఉందని కావాలనే కొంతమంది మండల స్థాయి నాయకులు పనులు తొందరగా జరగకుండా అడ్డుకుంటున్నారన్నారు. సర్పంచులు సభా దృష్టికి తెచ్చిన సమస్యలన్నిటిని అధికారులు వెనువెంటనే పరిష్కారం చేయాలని మళ్లీ సర్వసభ్య సమావేశం నాటికి ఈ రోజు సభలో చెప్పిన సమస్యలన్నీ పునరావృతం కాకుండా పరిష్కరించాలని ఎంపీపీ శరత్ రావు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నరసయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోపాలరావు, విద్యుత్ సహకార డైరెక్టర్ అంజిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.